

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు

ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతోపాటు విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజాతో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

అభివృద్ధి పనులు గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి నారాయణ

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై మంత్రి నారాయణ ప్రత్యేక దష్టి పెట్టారు. జరుగుతున్న అభివద్ధి పనులను మంత్రి నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. 8వ డివిజన్ స్టోన్ హౌస్ పేటలో ఆర్ఎస్ఆర్ స్కూల్ తో పాటు14వ డివిజన్లోని మల్లెల సంజీవ య్య స్కూల్ ఆధునీకీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు.కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : కార్పొరేషన్ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17 వ డివిజన్ ప్రాంతంలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని పినాకిని రెవెన్యూ లేఔట్ ను కమిషనర్ పరిశీలించారు. సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి సంబంధించి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు.ఆయన వెంట నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ అనిల్ కుమార్, వార్డు సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

రోడ్డు మార్జిన్ వ్యాపారులకు సూచనలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక సుబేదార్ పేట నక్కలోళ్ళ సెంటర్, 29వ డివిజన్ బి.వి నగర్, 28 వ డివిజన్ వేదయపాలెం, మహాత్మా గాంధీ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.నక్కలోళ్ల సెంటర్ కూడలిలో దుకాణాలు రోడ్డు మార్జిన్ పరిధి దాటకుండా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.బి.వి నగర్ ప్రాంతంలో రోడ్లపై చేరిన డ్రైన్ కాలువల మురుగునీటిని వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శితో సమన్వయం చేసుకొని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సర్వం కోల్పోయాం..ఆదుకోండి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాం.. సాయం చేసి ఆదుకోవాలని అగ్ని ప్రమాదబాధితుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఇస్కపాలెం పంచాయతీ ఖరేశ్వరపురం ప్రాంతానికి చెందిన ఎంబేటీ వెంకటేశ్వర్లు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఈ నెల 11వ తేదీన దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో ఈ ప్రమాదంలో ఇంట్లో దాచి ఉంచిన పొదుపు సభ్యులు డబ్బులు 13 వేల రూపాయలు, ఆటో నడిపి సంపాదించిన రూ. 12 వేలు, ఫ్రిడ్జ్, దుస్తులు, ఇంటి సామాగ్రి మొత్తం మంటల్లో కాలి బూడిద అయి కట్టుబట్టలతో మిగిలామని బాధితుడు వెంకటేశ్వర్లు అధికారుల వద్ద వాపోయాడు. అగ్ని ప్రమాదంతో వీధిన పడ్డ తమ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తహశీల్దార్, ఎంపిడిఒలకు విజ్ఞప్తి చేశాడు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రైతులకు యూరియా సరఫరా చేసే విషయంలో టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక దష్టి సరించిందని సొసైటీ ఛైర్మన్ నారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోవేర పాలెం గ్రామంలో రైతులకు యూరియా పంపిణ జరిగింది. స్థానిక టిడిపి నాయకులు ముత్యాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేడూరు సొసైటీ ఛైర్మెన్ నారాయణ పాల్గొని మాట్లాడారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి రైతుకు యూరియా అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందని నారాయణ చెప్పారు. యూరియా సమస్యపై పభుత్వం ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకుంటూ సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకొంటోందనిటిడిపి నేతలు ముత్యాలు శ్రీనివాసులు తెలిపారు.టిడిపి నాయకులు, జనసేన నా యకులు, ముత్యాల అమర్నాథ్ బాబు ఉన్నారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరికాదు

నెల్లూరులో..

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్ : మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ బుధ్ వారం స్థానిక విఆర్‌సి కూడలినుంచి కలెక్టరేట్ వరకు వైసిపి నేత, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగిది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మెడికల్

పలుచోట్ల వైసిపి నిరసనలు

కళాశాలల ప్రయివే టీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు.వైసిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కందుకూరు : మెడికల్ కాలేజీల ప్రయివవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా పట్టణంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు కద తొక్కారు. బుధవారం కందుకూరు అంబేద్కర్ విగ్రహం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకున్నారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజారోగ్య రంగాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల కన్వీనర్ నన్నం పోతురాజు, వలేటి వారిపాలెం మండల కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసిం హం, లింగసముద్రం మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు.

కందుకూరులో..

'నిమోనియా'పై అప్రమత్తం

'మెడికవర్' వైద్యులు కౌశిక్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : న్యూమోనియా అనేది మనిషి ఊపిరితిత్తులలో బాక్టీరియా, వైరస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వల్ల కలిగే అనారోగ్యాన్ని వైద్యబాషలో 'న్యూమోనియా'అంటారని, దీని వల్ల చిన్నపిల్లలు, వద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉంటుందని మెడికవర్ వైద్యశాల శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టరు కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ న్యూమోనియా దినోత్స వాన్ని పురస్కరించుకోని మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యసలహాలు, సూచనలు మీడియాకు వివరించారు. న్యూమోనియా వ్యాధి తీవ్రత, నివారణ ముందస్తు చికిత్స అవసరంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో అవసర మన్నారు. న్యూమోనియా లక్షణాలు అధిక జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగటం, ఛాతిలో నొప్పి అలసట వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యమైనదని తెలిపారు.

డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 36 డివిజన్లో బ్రహ్మానందపురం, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ వార్డు సచివాలయం ఎదుట సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సచివాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం సచివాలయ అధికారికి సమస్యల తీవ్రతను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం 36 డివిజన్ శాఖ కార్యదర్శి ఎన్. మాలకొండయ్య మాట్లాడారు. 36 డివిజన్లో దోమలు బెడద తీవ్రంగా ఉందన్నారు. డ్రైనేజీ కాలువలలో సక్రమంగా పూడిక తీయకపోవడం వలన మురికి నీరు నిల్వ ఉంటం వల్ల దోమలు ఉత్పత్తి ఎక్కువగా జరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. రోడ్లు కూడా సక్రమంగా లేవు. వెంటనే స్థానికంగా ఉండే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భాషా, ఎస్కే గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పిపిఎం నాయకులు

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఎపి పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి, ఇంజినీరింగ్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా యూనిట్ నేతలు కంద కూరు డివిజన్‌కు బుధవారం వచ్చారు. కందుకూరు డివిజన్‌లో ఉద్యోగ విరమణ చేసిన వారిని సభ్యులుగా చేర్చారు. ఈ అసోసియేషన్ ప్రధాన అజెండా రిటైర్మెంట్ అయిన ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ చేసిన రోజు ఆ ఉద్యోగికి రావాల్సిన మొత్తం బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఉద్యోగ విరమణ చేసినఉద్యోగులు,ఫ్యామిలీ పెన్షన్ పొందువారు లైఫ్ సర్టిఫికేట్ కోసం జనవరి 2026 నుంచి ఫిబ్రవరి 28.2026 లోపు రెన్యువల్ చేసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీరామ్ రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ పి.సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ సి.ఎం. వర కుమార్ పాల్గొన్నారు. కందుకూరులో జరిగిన సమావేశంలో సంఘం సభ్యులు రిటైర్డ్ ఉద్యోగులు ఎంవి మురళీ మోహన్, మాలకొండయ్య, పొనుగోటి మాల కొండయ్య,ఆగస్టీన్,అంకయ్య, ఇంటూరి మాల్యాద్రి, హస్సన్ సాహెబ్,అల్‌ఫ్రెడ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక ఎన్‌టిఆర్ నగర్ జాతీయ రహదారి సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రయివేట్ వైద్యశాలల్లో చికిత్సలు పొందుతున్న బాధితులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యసేవలందిస్తుందని ఎన్‌టిఆర్ వైద్యసేవా పథకం జిల్లా కో ఆర్డినేటర్ డాక్టరు ఎన్.వి.సుధీర్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైద్య చికిత్సలు పొందుతున్న బాధితులను కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టరు ఎన్‌టిఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ కర్త, ఎన్.వి.సుధీర్‌కుమార్, మేనేజర్ వెంకట మురళి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్సలు పొందుతున్న వారికి ఎన్‌టిఆర్ వైద్యసేవ - పథకం ద్వారా మెరుగైన ఉచిత వైద్యం అందిస్తున్నామని, కుటుంబాలకు బరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :

చెన్నైలోని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ఆ కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ తెలిపారు. మొత్తం 30మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. మూడు దశల కఠినమైన ఎంపిక ప్రక్రియ అప్టిట్యూడ్ టెస్ట్, టెక్నికల్ ఇంటర్వ్యూ,హెచ్.ఆర్ రౌండ్ లలో విద్యార్థులు తమ సాంకేతిక జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యంతో ఎంపికయ్యారన్నారు. వారికి మూడు లక్షల ప్యాకేజ్ ప్రకటిం చారన్నారు. ఈ నియామకాన్ని సంస్థ హెచ్.ఆర్‌లు శబనేశ్ రుబేశ్ సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ ఈ అద్భుత ఫలితానికి విద్యార్థుల కషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ టీమ్ శ్రమ కారణమన్నారు. డ్రైవ్‌ను అకాడమిక్ ఇన్‌చార్జ్ మీరవలి, డాక్టర్ విక్రమ్, సహిత్య, సుమలత,భరద్వాజ్ సమన్వయం చేసి విజయ వంతంగా నిర్వహించారన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

సంపూర్ణమ్మకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

వేదాయపాలెం మన్సూర్ భవన్ వాచ్మెన్ భార్య సంపూర్ణమ్మ మంగళవారం సాయంత్రం మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ రాపూరు మండలం పులిగల పాడులో నిర్వహించిన మృతురాలి అంత్యక్రియలకు హాజరై నివాళి అర్పించారు. 25వ డివిజన్ శాఖ కార్యదర్శి కే కష్ణమూర్తి. గౌరీ ప్రసాద్. పాండ్ర వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జోగి రమేష్‌కు పరామర్శ

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయి జిల్లా కేంద్రంలోని జైలులో ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్ ను బుధవారం ఎంఎల్‌సిలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తలసిల రఘురాం ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనం తరం వారు మీడియాతో మాట్లా డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తుందన్నారు. ఇదే తీరుతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తే ప్రజలే ఆ పార్టీకి బుద్ధి చెబుతారన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నేడు ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని సుందరయ్య నగర్ ప్రాంతంలోని జాతీయ రహదారికి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలంటూ డిమాండ్ చేస్తూ నేడు సుందరయ్యనగర్ ప్రాంతంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు, ఆ డివిజన్ సిపిఎం శాఖ సభ్యులు ఒంగోలు సుధీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని జాతీయ రహదారిపై ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడం, ప్రజలు ప్రాణాలు కోల్పోవడం సర్వసాధారణమైపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ సర్వీసు రోడ్డు, అండర్ పాస్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఎస్‌పి అజిత వేజండ్ల

ప్రజాశక్తి-నెల్లూరు

ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాత్రి సమయంలో వాహనాలు నడుపుతున్న డ్రైవర్లతో 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి సమయం దాటిన తర్వాత ఎస్‌పి స్వయంగా వెంకటాచలం టోల్ ప్లాజా ప్రాంతానికి చేరుకోని రోత్రి సమయంలో ప్రయాణించే వాహనాల డ్రైవర్లను నేరుగా కలిసి వారి చేత నీటితో ముఖం కడిగించి, వాహనాలను వేగంగా నడపొద్దని, నిద్ర వస్తే వాహనాలను విశ్రాంతి ప్రాంతాల్లో నిలుపుకోవాలని జాగ్రత్తలు చెప్పి పంపించారు. రాత్రి సమయంలో డ్రైవర్లలో నిద్ర మత్తు, అవగాహన లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు తగ్గించడం, వారి భద్రతా అవగాహన పెంచడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వాహనాలు నడిపే సమయంలో రహదారిపై ఉన్న స్పీడ్ లిమిట్ బోర్డులను గమనించి, ఆ వేగంలోనే వెళ్లడం ద్వారా ప్రమాదాలను నివారిం చవచ్చున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ఘోర ప్రమాదాలకు దారితీస్తుం దన్నారు. డ్రంకెన్ డ్రైవింగ్ పై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకుంటామని వాహన చోదకులకు హెచ్చరికలు చేశారు.

డ్రైవర్ల ద్వారా మొఖం కడిగిస్తున్న ఎస్‌పి అజిత

భవనాలు క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి-కందుకూరు

అనధికార భవనాలు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని కందుకూరు మున్సిపల్ కమీషనర్ కె అనూష తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జి.ఓ. నెం: 225 మేరకు భవన నియమాలను ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం బిపిఎస్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. తెలిపారు. ఇది 31-08-2025 ముందు నిర్మించిన అన్ని అనధికార భవనాలను రెగ్యులర్ చేయుటకు మాత్రమే వర్తిస్తుందన్నారు. నేటి నుంచి :11-03-2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్రీడాకారిణికి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు

అండర్ - 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల రైల్వే కోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కందుకూరుకు చెందిన టువంటి బి. లక్ష్మీ అక్షర బంగారు పతకం సాధించింది. ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్లో జరగబోవు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైందని జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం తెలిపారు.ఎంపికైన క్రీడాకారిణి అక్షరను, కోచ్ పి.అఖిల్‌ని డిఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, డైరెక్టర్ బాల భాస్కర్, ప్రిన్సిపాల్ నరేంద్ర,కార్యదర్శి అబ్దుల్ సలాం తదితరులు అభినందించారు.

క్రీడాకారిణినని అభినందిస్తున్న దృశ్యం

ముమ్వా కొండయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు

సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ ముమ్వా కొండయ్యను బుధవారం సిసిఎం నాయకులు పరామర్శించారు.కందుకూరు ప్రాతంలో సిపిఎం అభివృద్ధికి తీత్రంగా కృషి చేసిన డాక్టర్ ముమ్వా కొండయ్య అరోగ్య సమస్యలతో కందుకూరులోని ఇంట్లో ఉంటున్నారు. పరామర్శిం చినవారిలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు జాలా అంజయ్య, కందుకూరు డివిజన్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, జి వెంకటేశ్వర్లు, కొండేపి మండల కార్యదర్శి సిపిఎం కార్యదర్శి కెజి మస్తాన్, కందుకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి ఎస్ఎ గౌస్ డాక్టర్ ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

పేదల సహాయార్థం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు బుధవారం పట్టణంలో ప్రతి ఇంట్లో పాత దుస్తులు సేకరించి అవసరమైన పేద వృద్ధులు, పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్, ఎమ్‌డి అష్ఫాక్ పాల్గొన్నారు.

ఇరుకు రోడ్డులో

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయొద్దు

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలో ఎన్‌టిఆర్ నగర్‌లో ప్రజల ఇష్టానికి భిన్నంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ నగర్లో చిన్న చిన్న రోడ్లు ఉన్నాయి. ఆ ఇరుకైన రోడ్లలో స్కూల్ బస్సులు, ఇతర వాహ నాలు తిరగడమే కష్టంగా ఉంది. అలాం టి చోట ట్రాన్స్నార్మర్ పెడితే ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగు తుందని అధికా రులకు చెప్పిన వినిపిం చుకోవటం లేదంటున్నారు. ప్రజల అభీష్టానికి భిన్నంగా ఏర్పాటు చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామనని హెచ్చరిస్తున్నారు.

నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాకర్ల

యువతకే ప్రాధాన్యత- కన్వీనర్గా మునగాల

ప్రజాశక్తి-జలదంకి: తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నూతన కార్యవర్గం ఏర్పాటులో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ యువతకు ప్రాధాన్యతనిచ్చి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లయింది. గతంలో ఈ పార్టీలో నియోజకవర్గస్థాయిలో పనిచేసిన పెద్దలంతా ఈ మండలంలోని పాత తరం పెద్దలు ఎలా చెబితే అలా వారు పనిచేసుకొనేవారని విమర్శలు ఉన్నాయి. వారు ప్రతిపాదించిన వారికి పదవులు కట్టబెట్టేవారు. అప్పటినుండి ఇప్పటివరకు కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు, మాజీ మంత్రి కలికియాదలి రెడ్డి కొరకొలో పనిచేసిన పెద్దల కనుసన్నల్లోనే పదవుల పరంపర కొనసాగేది. వారికి సంబంధించిన వారే మండల స్థాయిలో పెత్తనాలు చేసేవారు. వీరు కూడా ఆ పెద్దల వద్ద తోకలాడిస్తూ వారి అనుయాయులకు మాత్రమే పదవులు చేసేవారు. వీరి నిర్ణయాలు ప్రస్తుతం యువతకు మింగుడు పడేవి కావు. ఈ పరిణామాల గురించి ఇటీవల ఈ మండలానికి చెందిన యువత కొత్తతరం నాయకులు అధిష్టానానికి కూడా పలుమార్లు ఫిర్యాదులు పంపినట్లు ప్రచారముంది. ఈ పరిణామాలు ఆ పార్టీలోని సెంటిమెంట్లకు కుంపటిలా తయారైంది. ఈ కారణాలవల్ల ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా ఉన్న మండలం క్రమంగా బీటలు వారి పోయింది. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండల స్థాయి పదవుల కోసం ఆశావాహుల ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఒకవైపు పాత తరం నాయకులు మరోవైపు యువతరం నాయకులు పోటీలు పడ్డారు. యువతరం నాయకుల్లో మునగాల తిరుమలరెడ్డి పేరే ప్రధానంగా తెరపైకి వచ్చింది. పార్టీ అధికారంలో ఉన్నప్పటినుండి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండల కన్వీనర్ పదవి ఇవ్వాలని ఇవ్వాలంటూ ప్రతిపాదించారు. ఈ మండల పరిస్థితిపై అధ్యయనం చేసిన ఎమ్మెల్యే కాకర్ల బలోపేతం కోసం మండలంలో చురుకైన నాయకత్వం అవసరమని యువతకు ప్రాధాన్యతనివ్వాలని ముమ్మరంగా సాగుతున్నాయి. యువతకు ప్రాధాన్యత మూలంగా మునగాల తిరుమలరెడ్డికి కన్వీనర్ పదవి దక్కినట్లు అయింది. మండల పరిస్థితి పై వండుగాలో యువతకే చోటుదక్కడంతో కాకర్ల నిర్ణయం పాత తరం పద్ధతులను స్వస్తి పలికి నూతన వరవడికి శ్రీకారం చుట్టినట్లయింది.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

పార్టీలో కష్టపడిన ప్రతి నాయకుడికీ గుర్తింపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: తెలుగుదేశం పార్టీలో కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీ అధిష్ఠానం తప్పకుండా న్యాయం చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకు నిదర్శనమే వీరేంద్ర నాయుడికి ఎ ఎస్ ఎం ఈ డైరెక్టర్ గా పదవి ఇవ్వడమేనని చెప్పారు. ఎ ఎస్ ఎం ఈ డైరెక్టర్ గా పదవి రావడం పై ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, ఆతని అనుచరులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రశాంతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీ గజమాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే లక్ష్యంగా వీరేంద్ర నాయుడు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీరేంద్ర నాయుడికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో జెండా మోసిన, ఒడ్డు కలిగిన నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం వీరేంద్ర నాయుడు మాట్లాడుతూ తనకు పదవి రావడంలో అన్ని విధాలా సహకరించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే ఆ అపోహ ఉండేది, పాత నాయకులు పట్టించుకోకపోవటంతో ఆ అపోహ ఈ పదవితో తొలగిపోయిందన్నారు. పాత తరం నాయకులకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చాలా ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. తనకు లభించిన పదవి ద్వారా కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గానికి మరింత వన్నె తెచ్చేలా పని చేస్తామన్నారు. పాత నాయకులకు న్యాయం చేసే విధంగా ప్రశాంతమ్మ దంపతులు ఎంతో కృషి చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మునగాల రంగారావు, శ్రీ చాముండేశ్వరి ఆలయ చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, దొడ్డ మల్లికార్జున్ వేమిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, లెనిన్, గంపల అనిల్, బొద్దుకూరు సుధీర్, మచ్చ ప్రసాద్ పాల్గొన్నారు.

పార్టీకి బలం కార్యకర్తలే

ప్రజాశక్తి-కోవూరు : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం రుక్మిణి కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగింది. కొత్తగా ఎంపికైన అధ్యక్షులు, కన్వీనర్లు, అనుబంధ విభాగాల నాయకులకు టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రత్యేకంగా సిద్ధం చేసిన టిడిపి కేక్ కట్ చేశారు. అనంతరం కీర్తిశేషులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. 1983 నుండి టిడిపి కోసం అహర్నిశలు పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు కూడా అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పార్టీకి అసలైన బలం కార్యకర్తలే అని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి ఎదిగిన నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. గ్రామాల్లో టిడిపి పతాకం ఎగరాలంటే కార్యకర్తల ప్రజలతో మమేకమై ఉండాలని, ప్రజల అవసరాలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యత కొత్త కమిటీలదేనని అన్నారు. చంద్రబాబు విజన్, లోకేష్ శక్తియుక్తులు కలగలిసి తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు మార్గాలు నిర్దేశిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

38 నూతన ఇళ్ల గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి-కోవూరు : మండలం, చిన్న పడుగుపాడు స్టాప్ వీక్ కాలనీ రైల్వే ట్రాక్ సమీపంలోని ఎన్టీఆర్ గృహ నిర్మాణ లేఅవుట్లో నూతనంగా పూర్తిచేసిన 38 ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హిమాన్షు శుక్ల, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రధాన అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు గృహాల తాళాలు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలు మునిసిపల్ ప్రాంతాల్లో ఇళ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 19,678 ఇళ్లను ప్రారంభించగా, ఇందులో భాగంగా నేడు కోవూరులోని పడుగుపాడులో 38 ఇళ్లను ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, మిగతా అన్ని ఇళ్లను దశలవారీగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పీఎంఏవై 2.0 ద్వారా ఇల్లు లేని వారికి కొత్త ఇళ్ల మంజూరు కొనసాగుతుందని, ఇప్పటి వరకు 2,838 మందికి కొత్త గృహాలు మంజూరు చేసినట్లు వివరించారు. సొంత ఇల్లు లేని పేదలు స్థానిక సచివాలయాలను సంప్రదించి హౌసింగ్ వెబ్సైట్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్టీఆర్ ప్రారంభించిన పేదల గృహ నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదరణతో పెదకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో లేఅవుట్లలో మౌలిక వసతులు లేకపోవడం, అర్హులకు ఇళ్లు అందకపోవడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, ఆర్డీఓ అనూష, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించొద్దని నిరసన ర్యాలీలు

ఆత్మకూరులో

కావలిలో

ఉదయగిరిలో

కోవూరులో

ప్రజాశక్తి-కావలి.: రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలు ప్రయివేటీ కరించడాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం కావలి పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్.ఎస్.ఆర్. కల్యాణమండపం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు, తిరిగి ఆర్.డి.ఓ. కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఆర్.డి. ఓ. కార్యాలయ డివిజనల్ పరిపాలనాధి కారి ఊరుజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎం.ఎల్. ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత చదువు కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు లక్ష కోట్ల విలువ చేసే కాలేజీ లను వారి తొత్తులకు దారాదత్తం చేసేందుకు ప్రయివేటుపరం చేస్తున్నారన్నారు. వారి నిర్ణయాన్ని వ్యతి రేకిస్తూ నిరసనకు ముందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమ ంలోపరిశీల కులుగా ధనుంజయరెడ్డి పాల్గొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రయివేటీకరణ చేయొద్దు అంటూ కూటమి ప్రభుత్వాన్ని నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన భారీ ర్యాలీలో నియోజకవర్గం వైసిపి యువనేత అభినవరెడ్డి పాల్గొని నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా యువనేత అభినవ్ రెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయొద్దని నినాదాలతో ట్యాంక్ బండ్ బస్టాండ్ సెంటర్ లో నినాదాలతో హోరెత్తిస్తూ బయలుదేరిన ర్యాలీలో అడుగడుగున యువనేతను నాయకులు గజమాలలు పుష్పగుచ్చాలతో సన్మానాలతో స్థానిక తహశీల్దార్ కార్యాలయం కు చేరుకొని డిప్యూటీ తహశిల్దార్ షేక్ షాజియా కు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ యువనేత అభినవరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే మనకు దరిద్రం పట్టిందన్నారు. ఈ ప్రయివేటు పరం ను కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంతవరకు మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మరింత గ్రామ గ్రామాన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఎంపీపీలు, జెడ్పి టిసిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో ప్రజలకు వ్యవసాయం, విద్య, వైద్యం అందించాలనే సంకల్పంతో కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర కషి చేశారు, రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు మాత్రం ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆత్మకూరు పట్టణంలో బుధవారం ప్రజాఉద్యమం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించాల నుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ ద్వారా తీరని అన్యాయం జరుగుతుం దన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వైఎస్సార్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమ ంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య , వైసీపీ పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, జెడ పి టిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఏ ఎస్ పేట బోయళ్ల పద్మజారెడ్డి, మండల కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి కోవూరు

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి చేపట్టిన ప్రజా ఉద్యమ ర్యాలీ మంగళవారం కోవూ రులో జలపాతంలా చేరిన జన సందోహ ంతో ఘన విజయాన్ని సాధించింది. మాజీ మంత్రులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీ కోవూరు పట్టణాన్ని ఒక్కసారిగా ఉరకలెత్తించింది.

ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి: రెవెన్యూ డివిజను కోసం గురువారం స్థానికంగా జరిగే సభ, ర్యాలీ ను విజయవంతం చేయాలని ఆ సంస్థ ప్రతినిధులు శ్రీరామచంద్ర మూర్తి ,ఎండి ఖాజ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉద్యమనాయకులు ఇచ్చిన పిలుపు మేరకు 13న గురువారం ఉదయగిరిలో జరగనున్న డివిజన్ ఏర్పాటు కోసం చేసే ఉద్యమ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు వెల్లువలా పోల్గొనాలని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం జిల్లాల పునర్విభజనపై పున్హసమీక్షించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గత ప్రభుత్వంలో ఉదయగిరికి జరిగిన అన్యాయాన్ని వివరించి ఈ సారైన న్యాయం చేయమని అడిగిన ప్రజాప్రతినిధి కనిపించనే లేదు. స్థానిక ప్రజాప్రతినిధులు అడగందే అమ్మైనా బువ్వ పెట్టదనే సామెతను ప్రజానీకం గుర్తుకు తెచ్చుకుంటున్నారు. జిల్లామాట అటుంచి రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్ల పునర్విభజనలో మంత్రివర్గ ఉపసంఘం చేసిన ప్రతిపాదనల్లో ఉదయగిరి ఊసే కనిపించలేదు. ఉదయగిరి రెవెన్యూ డివిజను ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు కె వేణుగోపాల్ వెల్లడించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం లోని రామమూర్తి పేట , షిర్డీ సాయిబాబా ఆలయం సమీపంలో గల పి-4 పథకం కింద దత్తత తీసుకున్న " మున్సిపల్ మోడల్ స్కూల్ " లోని ఒకటి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు బుధవారం కలయిక విజ్ఞానకేంద్రం వివిధ రకాల పోటీలను నిర్వహించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. సాయికుమారి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. పరుగు పందెం పోటీలు,' నిమ్మకాయ - స్పూన్' పోటీ ,మ్యూజికల్ చైర్స్ పోటీలను గట్టుపల్లి రాంప్రసాద్ , పార్వతీశంకర్ న్యాయనిర్ణే తలుగా నిర్వహించారు.(డ్రాయింగ్ పోటీలను డ్రాయింగ్టీచర్స్ .రజనీకాంత్ ,ఎం.కవితన్యాయనిర్ణేతలుగా నిర్వహించారు . పాటల పోటీ ఉమాశర్మ , ఇలీంద్ర లావణ్య, న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తూ నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులను నవంబర్ 14 , బాలల దినోత్సవం నాడు సదరు పాఠశాలలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ఉపాధ్యాయినులు కె రాజ్యలక్ష్మి , కె . దొరసానమ్మ , ఎస్. సాయికుమారి, జి. మేరీ మంజుల పోటీల నిర్వహణలో పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-సంగం: పట్టణం లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ కేంద్ర సహకార బ్యాంకు సేవలు, అందించే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాజాత బృందం పాటలు, నాటకాల ప్రదర్శనల ద్వారా సాధారణ ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో బ్యాంకు సేవల గురించి వివరించారు. సొసైటీ ద్వారా రైతులకు అందించే రుణ సేవలు, పొదుపు పథకాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, ఇతర పథకాల గురించి కళాజాత ద్వారా వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ రైతులు, సాధారణ ప్రజలు సొసైటీ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని కోరారు. సొసైటీ లో అన్ని రకాల రుణాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ పిట్టు పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు.

నార్త్ రాజుపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో శ్రీ హరిహర తనయ అయ్యప్ప సేవ సమాజంలో అన్నదానం కార్యక్రమానికి నిర్వహించారు. ఉభయ కర్తలుగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వైఎస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు కలైవాణి దంపతులచే అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్పేట: మండల పరిధిలోని ఏఎస్ పేట గ్రామంలో పలు ఎరువుల దుకాణంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎరువుల దుకాణం షాపులకు వచ్చిన రైతులకు ఎరువులను ఎమ్మార్పీలకే విక్రయించాలని అదేవిధంగా బిల్లులను కచ్చితంగా ఇవ్వాలని, అధిక మోతాదుల్లో ఎరువులను రైతులకు అంటగట్ట కూడదని షాపు యజమానులకు తెలియజేశారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్ ను, ఎరువుల కు సంబంధించిన రేట్లను పరిశీలించారు.

అవార్డు రావడంపై హర్షం

ప్రజాశక్తి-వింజమూరు: స్థానిక ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న ఎస్కె ఖాదర్బాషాకు రాష్ట్ర ఉర్దూ ఉత్తమ ఉపాధ్యా యునిగా అవార్డు లభించడంపై యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెంచుల బాబు అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి వీరాంజనేయులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఎల్లప్పుడూ వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటాడని తెలిపారు.

పేద కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి-వింజమూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన అన్ని మండలాల నుండి ఎంపికైన 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.80 లక్షల విలువ గల సిఎం సహాయనిధి చెక్కులను ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లా డుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయ మని ఎల్లప్పుడూ భావించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ,మధ్యతరగతి కుటుంబాలకు సిఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తు న్నారని తెలిపారు.

యోగా పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 5న నెల్లూరులో జరిగిన జిల్లాస్థాయి అండర్ 17 యోగాసనాల విభాగంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన జెడ్పి బాలికోన్నత పాఠశాల విద్యార్థిని బి. కీర్తి సత్తా చాటి నవంబర్ 23,24 తేదీలలో బాపట్ల లో జరిగే రాష్ట్రస్థాయి మెగా పోటీలకు ఎంపిక య్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా శిక్షణ ఇచ్చిన పాఠశాల పీడీలు పి. సుమతి, ఎస్. నిహారిక లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. కోటేశ్వరమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినం దించారు.

ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-సంగం: మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల, బూత్, క్లస్టర్ ఇన్చార్జ్ల కమిటీ బాధ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈనెల 13వ తేదీన స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి ముఖ్య నాయకులు కలిసి కళ్యాణ మండ పంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కళ్యాణ మండపం నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన మండల, బూత్, క్లస్టర్ ఇన్చార్జ్లు ప్రమాణ స్వీకారం చేసి, పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో విజయం కోసం కషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ముఖ్య నాయకులు తాళ్లూరు గిరినాయుడు, ఆనం కైవల్యా రెడ్డి హాజరుకా నున్నట్లు వెల్లడించారు.

మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని బాణా శ్రీనివాసులురెడ్డి సూచించారు. కొత్త కమిటీ బాధ్యులు స్ఫూర్తితో పనిచేసి, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

ప్రజాశక్తి-ఎఎస్పేట: మండల పరిధి లో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ స్థాయి, యూనిట్స్ స్థాయి, గ్రామ, బూత్ స్థాయిలో కమిటీ బాధ్యులుగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యు లకు గురువారం ఉదయం 10:00 గంటలకు... ఏ ఎస్ పేట మండల కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరుగును. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఏర్పాటు చేశారు. అందరూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

సేవాభావం కలిగిన వ్యక్తి 'మాతూరు'

ప్రజాశక్తి-విడవలూరు

మాతూరు శీనన్న మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో టిడిపి నాయకులు మాతూరు శ్రీనివాసులు రెడ్డి బంధు మిత్రులు నిర్వహించిన సంస్మరణ సభ సందర్భంగా ఆమె మాతూరు శ్రీనివాసులు రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మాతూరు శ్రీనివాసులు రెడ్డి చనిపోయే నాలుగు రోజుల ముందు తనను కలిసి కుటుంబ సమేతంగా తిరుమల వెళ్లడం కోసం లెటర్ అడిగిన విషయాన్ని చెబుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. శీనన్న మృతితో కోవూరు నియోజకవర్గం ఓ రైతు నాయకుడిని కోల్పోయిందన్నారు. ఈ సందర్భంగా మాతూరు శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఇంటి పెద్దను కోల్పోయి విషాదంలో ఉన్న శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, ఓర్పు ప్రసాదించాలని ప్రార్థించారు.

రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక తహశీల్దార్ కార్యా లయంలో బుధవారం జరిగిన మండల స్థాయి రెవెన్యూ సదస్సు 80 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ గిరీష్ తెలిపారు. కావలి ఆర్డిఓ అర్జీలను స్వీకరించారు. కోర్టు కేసులు మినహా యించి మిగిలిన అర్జీలను 30 రోజుల్లో పరిష్కరి స్తామని ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వేయర్లు, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-వింజమూరు

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అధ్యక్షులు సూచనలతో ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అధ్యక్షత వహించారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రధాన నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ మహిళా నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని మండలాల బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. అనంతరం వాళ్లందరి చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎరువుల ప్రాధాన్యపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి:

వరి పంటలు నాటే రైతులు విత్తన శు ద్ధి ప్రాధాన్యత ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల పరిధిలోని కొండాయపాలెం, ఉదయగిరి బిట్. 1 లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం రైతులు వరి నా ర్లు పోయటానికి సిద్ధంగా ఉన్నా రని రైతులు విత్తనశుద్ధి ప్రాముఖ్యత ఎరువుల యాజమాన్యం గురించి వివరిం చాలన్నారు.

పేకాట స్థావరంపై దాడి...

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని పెద్దమాచనూరు పంటపొలాల్లో పేకాట స్థావరం పై సిఐ గంగాధర్ రావు, ఎస్ఐ శ్రీనివాసరావు దాడులు చేశారు. సమాచారం రావడంతో పేకాట స్థావరం పై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.50,240 నగదు 9 సెల్ఫోన్లను స్వాధీనం చేస ుకున్నారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చ రించారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల కేసు నిందుతుల పై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంత పేటలోని రామకోటయ్య భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. లీలమోహన్, ఎన్.రమణయ్యలు మాట్లాడారు. ఈనెల 10వ తేదీ ఢిల్లీ మహానగరంలో ఎర్రకోట పక్కనే జరిగినటువంటి బాంబు పేలుళ్ల కేసులో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పేలుళ్లకు ఉగ్రవాదుల పనేనని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. సుమారు 13 మందికి పైగా చనిపోయారని, పలువురు తీవ్ర గాయాల పాయలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పేలుళ్లకు సంబంధించిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను, తీవ్ర గాయాలైన వాళ్లను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. జిలాని ఖాన్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గుది విజయ్ కుమార్, నాయకులు తల్లు శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర లోకాయుక్తను నియమించాలి

ప్రజాశక్తి-కావలి: అవినీతిని నియంత్రించ డానికి ఏర్పాటైన లోకాయుక్త చట్టంపై అవగాహన పెంచు కొని అవినీతి రహితసమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండా రెడ్డి పేర్కొన్నా రు. నష్టపో యిన ఫిర్యాదారుడు కేవలం 150 రూపాయల తో సత్వర న్యాయం పొందవచ్చు నని తెలిపారు. గతంలో రాష్ట్ర లోకాయుక్త గా నిర్వహించిన జస్టిస్ సుభాష్యన్ రెడ్డి లోకాయుక్త వ్యవస్థకు వన్నెతెచ్చి నారని తెలిపారు. న్యాయం కోసం ఫిర్యాదు అధికారులు ప్రజాప్రతినిధులను విచారించి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగే విధంగా లోకాయుక్త కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, పౌర సమస్యలు రాష్ట్ర లోకాయుక్త చట్టం ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని దీని ద్వారా న్యాయం జరిగేందుకు దీన్ని వినియోగించుకోవాలని కోరారు.

గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశం

ప్రజాశక్తి దగదర్తి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.కృష్ణ గ్రామ వ్యవసాయ సహ యకులతో సమావేశాన్ని బుధవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎంతమందికి కౌలు, కార్డులు పంపిణీ చేశారని అడిగి తెలుసుకున్నారు. రబి సీజన్ స్టార్ట్ కావడంతో కౌలు కార్డులను రైతులకు అందించాలని సూచించారు మండలం మొత్తం 986 కౌలు కార్డులను పంపిణీ చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు మండలం లోంచి 335 కార్డులు పంపిణీ చేశామని తెలి పారు. మిగిలిన కూడా వీలైనంత త్వరగా రైతులకు అందించాలని సూచించారు. అదేవిధంగా రైతు గ్యారెంటీ కార్డును కూడా వీలైనంత త్వరగా రైతులు అందిం చాలన్నారు. రాబోయే రోజుల్లో ఈ కార్డు ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ ఎరువులు, లోన్లు కార్డు ఉంటేనే రైతులకు ఇస్తారని వారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రియాంక, విఆర్ఒలు, గ్రామ వ్యవసాయకులు పాల్గొన్నారు.



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ కావ్య

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి.

పేద ప్రజల "సొంత ఇంటి " కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 పథకంలో భాగంగా కావలి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 342 ఇళ్ళు మంజూరయ్యాయి. ఈ పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లాంఛ నంగా కావలి బుడంగుంట 17వ వార్డు ఎస్.టి. కాలనీ లో ఘనంగా జరిగింది. కార్యక్ర మానికి కావలి నియోజకవర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అధికారులు, కూటమి నాయకులు, వార్డు ప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారుల చేతుల్లోకి ఇళ్ల పట్టాలను అందజేశారు. వార్డులో ఇల్లు కట్టుకోబోయే లబ్ధిదారులకు 5000 రూపాయలు ఆర్థికసహాయం చేస్తానని ఎం.ఎల్.ఏ.హామీ ఇచ్చారు. చాలామంది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తమ సొంత ఇల్లు కల నెరవేరిందని, ఇది జీవితంలో మర్చిపోలేని క్షణమని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బుడమగుంట చెరువు నీటి సంఘ అధ్యక్షులు పులిమి రామిరెడ్డి, టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, జ్యోతి బాబురావు, జనసేన నేత సిద్ధు, పరుసు వెంకటేశ్వర్లు, కుందుర్తి కిరణ్ కుమార్, హౌసింగ్ ఈ ఈ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, డిఇ సాయిరాం, 17 వ వార్డు గిరిజనులు పాల్గొన్నారు.